



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 25 ఎడిటర్ : పాలగోని రాజేష్ శుక్రవారం 21 -03-2025 పేజీలు : 8 వెల : 4-00




## అమరావతి చిత్ర కళా వీధి పోస్టర్ ఆవిష్కరణ

అమరావతి, భీమోదయం:
అమరావతి చిత్ర కళా వీధి పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురువారం ఆవిష్కరించారు.

2లో

## లెక్క తప్పిన బడ్జెట్ అంచనాలు

- గత బడ్జెట్ నిధుల ఖర్చుపై పొంతన ఏదీ
- నియోజకవర్గానికి 3550 ఇల్లు ఎక్కడ
- మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రశ్న



2లో

## ప్రయాణికులకు దక్షిణమధ్య రైల్వే శుభవార్త

వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లు



## వరుగా నాలుగో రోజూ లాభాల బాట

400 పాయింట్లకు పైగా లాభాల్లో సెన్సెక్స్



2లో

ముంబై,మార్చి 20(ఆర్ఎన్ఎ): ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. వరుసగా నాలుగోరోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ముఖ్యంగా ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి.

## మాకు మానవత్వం, విజ్ఞత ఉంది. మీకు అవి లేవు

- దళితులను, బీసీలను క్యాబినెట్ నుంచి తీసేస్తే పాలనపై పట్టు చిక్కినట్టా!?
- రోజుకు 18 గంటలు పని చేస్తుంటే నాకు పట్టు రాలేదట
- హుందాగా ఉంటే అర్థం చేసుకునేవాళ్లు ఉండాలిగా
- అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సర్కారుపై దుష్ప్రచారం
- 11% వడ్డీకి అప్పు తెస్తే నేను దాన్ని 5 శాతానికి మార్పించా
- టెంపర్‌మెంట్ విషయంలో తగ్గేదే లేదని స్పష్టీకరణ
- 588 మందికి కారుణ్య.. 334 మందికి కొలువు పత్రాలు

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం

నోటిఫికేషన్లు ఇచ్చి.. కేసులు వేసి భర్తీ చేయకుండా ఆపేశారు



హైదరాబాద్, సాయి సూర్య

"రేవంత్ రెడ్డికి పాలనలో పట్టు రాలేదని అంటున్నారు. దళితుడు రాజయ్యను, బలహీన వర్గాలకు చెందిన ఈటల రాజేందర్‌ను మంత్రి వర్గం నుంచి తప్పిస్తే పట్టు వచ్చినట్లా!? వాళ్లను తీసేయడానికి సహేతుకమైన కారణం చెప్పి ఉంటే నీకు పట్టు ఉన్నట్లు! తప్పు చేసిన నీ సొంత మనుషులను అయినా లోపల వేయిస్తే పట్టు వచ్చినట్లు!? అంతే తప్ప.. పంచుకు తింటే పట్టు వచ్చినట్లా!?" అంటూ మాజీ సీఎం కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్లు సచివాలయానికే రాని వ్యక్తికి పాలనపై పట్టు వచ్చిందని అంటున్నారని, ప్రతి రోజూ 18 గంటలు పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న తనకు పట్టు రాలేదని అంటున్నారని విమర్శించారు. అప్పుడూ ఇప్పుడూ అధికారులు వాళ్లేనని, వ్యవస్థ కూడా అదేనని, మారింది

## 2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

- తరవాత వారితో ఒప్పందం రద్దు చేసుకున్నా
- దానితో తనకు ఎలాంటి సంబంధం లేదు
- నటుడు ప్రకాశ్ రాజ్ వీడియో విడుదల



## ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

- ఆకట్టుకున్న రఘురామ దుర్యోధన పాత్ర
- బాలచంద్రుడి వేషధారణలో మంత్రి కందుల దుర్గేశ్
- చప్పట్లతో అభినందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్



విజయవాడ,సాయి సూర్య
విజయవాడఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతికకార్యక్రమాలను స్వయంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, తదితరులు హాజర య్యారు. కేవలం 11

మిగతా 2లో

## బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

### టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు

### రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు






హైదరాబాద్,సాయి సూర్య బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

- మిగతా 2లో పేజీలో

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం





మిగతా 2లో

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21 మార్చి 2025

## బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

(మొదటి పేజి (తరువాయి)

నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు.

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపుర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపుర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

## అమరావతి చిత్ర కళా వీధి పోస్టర్ ఆవిష్కరణ

(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్ లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందన్నారు.

ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. తేజస్వి పోడపాటి మాట్లాడుతూ సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికారతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిందని ఆమె పునరుద్ఘాటించారు. ఏప్రిల్ 4న రాజమండ్రి, లాలా చెరువు రోడ్డులో జరగనున్న అమరావతి చిత్ర కళా వీధి కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుందని వివరించారు.

## లెక్క తప్పిన బడ్జెట్ అంచనాలు

హైదరాబాద్,మార్చి20 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉన్నదని, అది తూతూ బడ్జెట్ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సికింద్రాబాద్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో పొందుపర్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు గత బడ్జెట్ లో కూడా ప్రకటించారని, ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు. అధికారం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం నాలాలలో పూడిక తొలగింపు పనులకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు పూడిక తొలగింపు పనులు ప్రారంభించలేదని, ఇంకెప్పుడు చేపడతారని ప్రశ్నించారు.

## ప్రయాణికులకు దక్షిణమధ్య రైల్వే శుభవార్త

హైదరాబాద్,మార్చి20 ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ -ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది.

## వరుగా నాలుగో రోజూ లాభాల బాట

(మొదటి పేజి (తరువాయి)

అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. బుధవారం ముగింపుతో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఫైనాన్స్ స్టాక్స్ భారీ లాభాలను ఆర్జించాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 76 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 899 పాయింట్ల లాభంతో 76, 348 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 283 పాయింట్ల లాభంతో 23, 190 వద్ద స్థిరపడింది. చాలా రోజుల తర్వాత 23 వేలకు పైన రోజును ముగించింది. సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఫియోనిక్స్ మిల్స్, భారతీ ఎయిర్-టె-ల్ షేర్లు లాభాలను ఆర్జించాయి. కేఈఐ ఇండస్ట్రీస్, పాలీక్యాబ్, పేటీ-ఎమ్, హావెల్స్ ఇండియా షేర్లు నష్టాలను చవిచూశాయి.

## ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

(మొదటి పేజి (తరువాయి)

తమ తమ స్థానాల్లో నిలబడి రఘురామను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందించారు. దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు.





వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

సూర్యాపేట,మార్చి20 ఓ సింగర్ చెప్పిన ట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త



అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవం తంగా ఉద్యమం, సమర్థ వంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు.

## 2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

హైదరాబాద్,మార్చి 20 ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. వాటికి ప్రచారకర్తలుగా ఉన్న సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణకు పిలుస్తున్నారు. ఈ జాబితాలో సీనియర్ నటుడు ప్రకాశ్‌రాజ్ పేరు కూడా ఉంది. ఈ వ్యవహారం తన దృష్టికి రావడంతో ప్రకాశ్‌రాజ్ స్పందించారు. ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం నేను ఒక విలేజ్‌కు షూటింగ్ కోసం వచ్చాను. ఆన్‌లైన్ గేమింగ్ యాప్ కేసుల గురించి, నేను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతోందని ఇప్పుడే నాకు తెలిసింది. అందరినీ ప్రశ్నించే నేను సమాధానం చెప్పాలి కదా! 'అలాంటి ప్రకటన ఎలా చేస్తార'ని అందరూ నన్ను ప్రశ్నిస్తున్నారు. 2016లో ఆ యాడ్ నా దగ్గరకు వచ్చింది. చేసిన మాట నిజం. అది తప్పని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నా. 2017లో నా అగ్రిమెంట్ పొడిగిస్తానని వాళ్లు అడిగితే, 'ఆ యాడ్ తెలియక చేశాను. ఏడాది కోసం అగ్రిమెంట్ అయిపోయింది కాబట్టి, వెంటనే దాన్ని ఆపమని మీకు చెప్పలేకపోయా. ఇక ఆ యాడ్‌ను ప్రసారం చేయొద్దు. నేనూ నటించను' అని చెప్పాను. దాని తర్వాత ఏ గేమింగ్ యాప్‌లకు ప్రచారకర్తగా పనిచేయలేదని తెలిపారు. 2021లో లో ఆ కంపెనీ ఇంకో కంపెనీకి అమ్మేస్తే, ఏదో సోషల్‌మీడియా వేదికలో నా ప్రకటన వాడారు. అందుకు వాళ్లకు లీగల్ నోటీ-సులు పంపాను. ఆ ప్రకటన తొలగించాలని వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించాను. వెంటనే వాళ్లు ఆపేశారు. ఇప్పుడు మళ్లీ అది లీకైంది. అందువల్లే ఈ సమాధానం చెబుతున్నా. ఇప్పటివరకూ పోలీస్‌శాఖ నుంచి నాకు ఎలాంటి సందేశం రాలేదు. వస్తే, వాళ్లకు వివరణ ఇస్తా. 9ఏళ్ల కిందట అదీ, ఏడాది కాంట్రాక్ట్ కోసం పనిచేసిన మాట వాస్తవం. మళ్లీ ఆ యాడ్ చేయలేదన్నది నిజం.

## మాకు మానవత్వం, విజ్ఞత ఉంది. మీకు అవి లేవు

(మొదటి పేజి (తరువాయి)

మంది మంత్రులు మాత్రమేనని తెలిపారు. అప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ తదితరులు ఉంటే.. ఇప్పుడు రేవంత్, సీతక్క, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు తదితరులు ఉన్నారని చెప్పారు. మరి మేం ఎక్కడ విఫలమయ్యామని నిలదీశారు. కొలువుల పండుగ పేరిట రవీంద్ర భారతిలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖలో 588 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా పురపాలక శాఖ, మిషన్ భగీరథ విభాగాల్లో పలు ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. 'బిల్డ్ నౌ' పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. "నేను రాజకీయాల్లోకి వచ్చి 20 ఏళ్లు దాటింది. సీఎం అయ్యారు కాదా మారాలంటున్నారు. హుందాగా వ్యవహరించాలంటున్నారు. నేను హుందాగా వ్యవహరిస్తే.. అర్థం చేసుకునే వాళ్లు ఉండాలి కదా..?" అని వ్యాఖ్యానించారు. జానారెడ్డి పెద్ద మనిషిలా హుందాగా వ్యవహరించారని, దృతరాష్ట్ర కౌగిలితో కేసీఆర్



ఆయన గౌరవాన్ని మంటగలిపారని ఆరోపించారు. మీ పాలనలో కోదండరామ్ తలుపులు పగులగొట్టించారని, మీలాగే మేం కూడా పోలీసులను ఆదేశిస్తే.. ఇళ్లలో నుంచి బయటకు రానీయకుండా తాళమేసి ఒంగోబెట్టి దంచరా? అని ప్రశ్నించారు. కేటీఆర్ తలుపులు పగులగొట్టి వీపులు వలగ దంచరా? అని మండిపడ్డారు. "పోలీసులకు మీరు చెప్పారు. నేను చెప్పలేదు. అలాంటి విధానానికి మేం వ్యతిరేకం. గడీల్లో దొరల్లాగా పెరగకపోవచ్చు. మాకు మానవత్వం ఉంది. మీకు అది లేదు. నేను విజ్ఞతను ప్రదర్శిస్తున్నా. అది మీరు చూపలేదు. మీకు మాకు అదే తేడా" అని స్పష్టం చేశారు.

## ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

(మొదటి పేజి (తరువాయి)

ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21
మార్చి 2025

# పది పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు

**-ఎంఈఓ ఏ పాండురంగారెడ్డి**
**-20 పాఠశాలలో మొత్తం 897 మంది విద్యార్థులు**
**-5 పరీక్ష కేంద్రాలు, 55 మంది ఇన్విజిలేటర్ నియామకం**



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 19):. యాచారం మండలంలోని పది పరీక్షలకు నిర్వహణ సంబంధించింది పటిష్టమైన ఏర్పాట్లు చేయునట్లు యాచారం మండల విద్యాధికారి ఏ పాండురంగ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 15, ప్రవేట్ పాఠశాలలు 5, మొత్తం 20 పాఠశాలలో 897 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాలు: 1 జడ్.పి.హెచ్.ఎస్ నంది వనపర్తి 200 మంది, 2 జెడ్ పి హెచ్ ఎస్- యాచారం 200 మంది, 3 పుడమి స్కూల్ యాచారం 196 మంది, 4 టీజీఎంఎస్ గునుగల్ ఏ సెంటర్ 1503 మంది ,5 టీజీఎంఎస్ గునుగల్ బి సెంటర్ 148 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, డిఇఓ ఆదేశాల మేరకు ఐదు సెంటర్లలో త్రాగునీటి, టాయిలెట్స్, ఫ్యాన్స్, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్ణీత సమయానికి విద్యార్థులు పరీక్షకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు.

# మొండి గౌరెల్లి గ్రామాన్ని ఆదుకోండి

- మాజీ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేత
- గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు
- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- ప్రజలు ఆందోళన చెందొద్దు
- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి భరోసా





యాచారం సూర్య న్యూస్ (మార్చి 19):. యాచారం మండలంలోని మొండి గౌరెల్లి లో భూ సేకరణ వెంటనే ఆపేయాలని, నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ చైర్మన్ కోదండ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు.
కోదండ రెడ్డి మాట్లాడుతూ.. మొండి గౌరెల్లి గ్రామంలో భూసేకరణ, నిలిపివేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. యాచారం మండలాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మా గ్రామాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని ఆయన దృష్టికి గ్రామ ప్రజలు రైతులు తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాను రద్దు చేస్తామని వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. పారిశ్రామిక పార్కు పేరుతో రైతుల దగ్గర భూములు బలవంతంగా భూసేకరణ చేయడం, నోటిఫికేషన్ వేయడం, మొండి గౌరెల్లి ప్రజలకు, రైతులకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకానికి ప్రజల కోసం మరో ఉద్యమానికి బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి అంజయ్య యాదవ్, మేకల యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, తాండ్ర రవీందర్, సంఘం రవి, సందీప్ రెడ్డి, ఎడెల్లి యాదయ్య, మాదం జంగయ్య, గుర్రం భాస్కర్ రెడ్డి, ఎలిమినేటి ప్రతాపరెడ్డి, బడే కుమార్, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ -బీసీలకు రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం**



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి, (మార్చి 20)కేశంపేట మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42% బిల్లు అసెంబ్లీలో ఆమోదం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని గురువారం మండల పార్టీ అధ్యక్షులు గూడ విరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, భాస్కర్ గౌడ్ ,నాయకులు పల్లె ఆనంద్,కరుణాకర్ రెడ్డి, వై. గిరియాదవ్,పర్వతాలు, పెంటయ్య,రమేష్,అమేర్, శ్రీనాథ్,అనసూయమ్మ, లింగం,నాగిళ్ల భాస్కర్,రాజేందర్ రెడ్డి ప్రకాష్ గౌడ్,గోపాల్,సురేష్,పవన్, నర్సింలు,చంద్రయ్య,బాలాజీ,శ్రీశైలం,భీమయ్య,ఆంజయ్య,నాగేష్,రాఘవేందర్,మధు,అఖిల్,శ్రీకాంత్,సచిన్ తదితరులుపాల్గొన్నారు.

# దశదిన ఖర్మకు 50 కేజీల బియ్యం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




చండూరు మార్చి 20 (సూర్య టుడే):
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఏర్పుల సత్యనారాయణ గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. గురువారం రోజు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో మాట్లాడి ఏర్పుల సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి అని అదేవిధంగా పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,గడ్డం వెంకయ్య, గడ్డం మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు గొందిగల్ల గాలయ్య, గడ్డం గాలయ్య,ఏర్పుల యాదయ్య, ఏర్పుల జంగయ్య, ఏర్పుల మునేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గంలోని 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే




కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 20
మీ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయడానికి సిద్ధమైన ఈ సమయంలో, మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలులిఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి %-% విజయం మీ సొంతం అవుతుంది!"కృషి, పట్టుదల, సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించగలం. చదివిన ప్రతి పాఠం, సాధించిన ప్రతి అనుభవం మీ భవిష్యత్తును మెరుగుపరచడానికి తోడ్పడతాయి. ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్ష రాయండి. మీపై నమ్మకం ఉంచండి, విజయం సాధించండి.

## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలి పదవ తరగతి విద్యార్థులకు అల్ ద బెస్ట్ కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 20
పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థికి పేరుపేరునా కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఆశీస్సులు అందించారు. రేపటి నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల్లో మనోధైర్యంతో పరీక్షలను రాయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యకు దిశానిర్ధేశం చేసే పదో తరగతి పరీక్షలను ప్రతీ విద్యార్థి సైతం బాగా రాయాలని, తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆల్‌దిబెస్ట్ చెప్పారు.

# విద్యార్థులు ఆందోళన వీడితే పదిలో అద్భుత ఫలితాలు

**తెలంగాణ సామాజిక స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డివిజన్ అధ్యక్షుడు రహీముద్దీన్.**

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20
నేడు పదవ తరగతి వార్షికపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ డివిజన్ అధ్యక్షుడు రహీముద్దీన్ అన్నారు. నేటి నుంచి చింతపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ఎస్ ఎస్ సి బోర్డు నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సమయాన్ని పాటిస్తూ విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షల కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు గానీ ఉపాధ్యాయులకు గాని టోల్ ఫ్రీ నెంబర్ కుగాని సంప్రదించాలని రహీముద్దీన్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా స్థిమితంగా ప్రశ్నాపత్రం తీసుకున్న వెంటనే జవాబులు రాయడం సరికాదు ముందుగా ప్రశ్నలన్నీ చదివి అర్థం చేసుకున్నాకే సమాధానం రాయాలన్నారు. సమాధానం పత్రాలతో కూడిన బుక్ లెట్ లో ప్రతి పేజీకి ఎడమవైపు రెండు సెంటీమీటర్ల మార్జిన్ వదలాలి.



ప్రశ్నపత్రంలో బాగా వచ్చిన ఏ ప్రశ్నకైనా ముందుగా జవాబు రాయచ్చు ఆ ప్రశ్న నెంబర్ ను ఎడమవైపు మార్జిన్ లో తప్పక వేయాలి. ప్రశ్నల నెంబర్లు తప్పుగా వేయడం మర్చిపోవడం చేయొద్దు. ఎరుపు సిరా పెన్నులు నిషేధం నలుపు నీలం సిరా పెన్నులు మాత్రమే వాడాలని గుర్తుంచు కోవాలన్నారు. పెద్దపెద్ద అక్షరాలతో మరీ ఎక్కువ మార్జిన్ వదిలి పేజీలు నింపితే ప్రయోజనం శూన్యం అన్నారు. దిద్దేటప్పుడు ఉపాధ్యాయులు అసహనానికి గురయ్యే అవకాశం ఉందని జవాబులు వ్యాసంలో కాకుండా పాయింట్ రూపం లో రాస్తే మంచి మార్కులు వచ్చే అవకాశం ఉంది.

రాయాల్సినవన్నీ పూర్తయ్యాక ఐచ్ఛిక ప్రశ్నలు మొదలు పెట్టాలని, తెలుగు, హిందీ, ఆంగ్లంలో వ్యాకరణం ముఖ్యమైనదని, అక్షర దోషం లేకుండా చూసుకోవాలి. గ్రాపులు, పట్టాలు, బొమ్మలు పెన్సిల్ తోనే గీయాలి భౌతిక శాస్త్రంలోని సమస్యల్లో ప్రమాణాలను రాయడం మరవద్దు జీవశాస్త్రంలో ప్రయోగాలకు సంబంధించి చిత్రాలు తప్పనిసరిగా గీయాలి సాంఘిక శాస్త్రంలో సమకాలీన అంశాల్లో నిత్య జీవిత ఉదాహరణలు అన్వయిస్తూ రాయాలి.
పరీక్ష సమయం పూర్తయ్యాకే బయటకు రావాలి వచ్చిన తర్వాత పరీక్షకు సంబంధించి స్నేహితులు తల్లిదండ్రులు చర్చిం చకూడదు దీని ప్రభావం మరసటి పరీక్ష పై పడుతుందని గుర్తుపెట్టుకోవాలని మహిముద్దీన్ తెలిపారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21 మార్చి 2025

# విమర్శిస్తేనే అభివృద్ధి కాదు

## మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్



కొత్తూరు, సూర్య టుడే (మార్చి 20)
గత ప్రభుత్వాన్ని విమర్శిస్తే అభివృద్ధి చేసినట్టు కాదు, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్. మీడియా సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను విమర్శించినంత మాత్రాన అభివృద్ధి చేసినట్టు కాదని గుర్తు చేసుకోవాలన్నారు.అభివృద్ధి అంటే గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధుల కంటే ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి చేసినాడు. ఈ మాటలు చెప్పాలి, అంతేకాకుండా 15 నెలల కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేసినాము అనడం సిగ్గుచేటు. కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏనాడు మాజీ ఎమ్మెల్యేలను విమర్శించలేదన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి తెరలేపిందని, ఇలాంటి సంస్కృతి మునుపు ఎన్నడు చూడలేదు. అభివృద్ధి చేసి మాట్లాడండి. అంతేగాని నిందలు వేస్తేనే అభివృద్ధి కాదు. డిపి వరల్డ్ పై మూడు నెలల క్రితం కాంగ్రెస్ నాయకులు అసైన్డ్ భూములు కబ్జా చేశారని తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని అన్నారు.అందులో ఉన్న మతలబు ఏమిటో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.కుమ్మరి గూడ నుంచి డిపి వరల్డ్ కంపెనీ వరకు వేసిన రోడ్డు ఇప్పుడు చేస్తున్న పనులతో సంబంధం ఏంటి. చిల్లర మల్ల రాజకీయాలు ఇప్పటికైనా మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాతుక దేవేందర్ యాదవ్,కౌన్సిలర్స్ సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,బ్యాగరీ ప్రసన్న లత యాదయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రోల లక్ష్మయ్య,జంగ గళ్ళ శివకుమార్,జోగు బాలరాజ్, రవి నాయక్,సిటీ కేబుల్ వెంకటేష్,రాజశేఖర్,నాగరాజు గౌడ్,చింతకింది పాండు,శ్రీను చారి,శ్రీనివాస్ గౌడ్, నరసింహ,జంగ గళ్ళ ప్రవీణ్, సాయి,బాను, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## షాద్ నగర్ ఎస్సీ సెల్ నాయకులు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 20):
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ... షాద్ నగర్ చౌరస్తా లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ జగన్ , జాంగా రవి, బాదేపల్లి సిద్ధార్థ, పట్టణ అధ్యక్షుడు కె. చెన్నయ్య కాంగ్రెస్ షాద్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ,చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ చెంది తిరుపతి రెడ్డి ,బస్వం జమ్రుద్ ఖాన్ , ఇబ్రహీం దూసకల్ యాదయ్య దాకన్న గారి మనీష్ ,సోలిపూర్ అనిల్ కుమార్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన - కాంగ్రెస్ పార్టీ నాయకులు





చండూర్ మార్చి 20 (సూర్య టుడే): అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి, ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు , ప్రత్యేకంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. చండూరు మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, చండూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చండూరు మండల అధ్యక్షుడు కురుపాటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చండూరు పట్టణ అధ్యక్షుడు ఇరిగి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్గి మల్లేష్, ఇరిగి వెంకటేశం, మాస కృష్ణ, గంటకంపు అశోక్, ఇరిగి చరణ్, బుషిపాక శంకర్, యాదయ్య, ఇరిగి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా, ధ్రువీకరణ, సమర్పణపై సమీక్ష సమావేశం

## జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్,సూర్యటుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలోజిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీతతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా యొక్క నిరంతర ధృవీకరణ, వాటి సమర్పణ, 20.03.2025 నాటికి పెండింగ్‌లో ఉన్న 6,7, 8 ఫారమ్‌లు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం వంటి పలు అంశాలపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సీఈఓ సూచనల మేరకుఅసెంబ్లీ స్థానాలల్లో పోలింగ్ కేంద్రాలు, వాటికి కేటయించిన బూత్ లెవల్ ఆఫీసర్లకు సంబంధించిన వివరాలను వివరించారు. యల్.బి.నగర్,మహేశ్వరం, రాజేంద్రనగర్, శేర్‌లింగంపల్లి, చేవేళ్ళ, షాద్ నగర్, కల్వకుర్తి, ఇబ్రహింపట్నం నియోజక వర్గాలలోని గ్రామీణ ప్రాంతంలో 1065, పట్టణ ప్రాంతంలో 2436 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వీటికి మొత్తంగా 3501 బూత్ లెవల్ పోలింగ్ ఆఫీసర్లను ఇంతకముందు నియమించామన్నారు. లింగ ప్రాతిపాదికన 20.03.2025 నాటి వరకు మొత్తం 8 నియోజకర్గాల్లో పురుషులు 1889115, స్త్రీలు 1785501, ట్రాన్స్ జెండర్434 గా ఉండగా మొత్తం ఓటర్లు 36,75,050 ఉన్నారన్నారు.

ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ఫాం 6,7,8 ఫామ్ లను త్వరగా క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. గతంలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల పెండింగ్ వాటి పై మాట్లాడుతూ ఇప్పటికి అందజేయని అభ్యర్థులు త్వరగా అందించాలన్నారు. వీటిపై ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. అదే తరుణంలో రాజకీయ పార్టీల నుండి నియమించాల్సిన బూత్ లెవల్ ఏజెంట్లను త్వరగా నియమించాలని, వారి వివరాలనుఇఆర్ఓలకు పార్టీ నాయకులు త్వరాగా అందజేయాలని తెలియజేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపియం, సిపిఐ, బిఎస్‌పి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ ఓవంఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలి యస్.ఎఫ్ .ఐక్యాంపస్ ప్రజాస్వామ్యం లేకుండా రిజిస్టర్ తీసుకునివచ్చిన అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలి.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలి యస్.ఎఫ్ .ఐ

**క్యాంపస్ ప్రజాస్వామ్యం లేకుండా రిజిస్టర్ తీసుకునివచ్చిన అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలి.**



కొండమల్లేపల్లిసాయి సూర్య న్యూస్ మార్చ్ 29:
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో కళాశాల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమం మొదలు తెలంగాణ ఉద్యమం వరకు పోరాటాలకు కేంద్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంనీ, ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ మా ఏడవ గ్యారంటీ అని ప్రకటించి నియంతృత్వ పోకడలు ఇక్కడ చెల్లదంటూ నాడు ప్రగతి భవన్ కంచెలు తీసిన రాష్ట్ర ప్రభుత్వం నేడు క్యాంపస్ లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండకూడదు అని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ రిజిస్టర్ నరేష్ రెడ్డి చేత జారీ చేయించారునీ విమర్శించారు. ఈ సర్క్యులర్ అప్రజాస్వామ్యం, అనైతికం, తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని (ఎస్.ఎఫ్.ఐ) కొండమల్లేపల్లి మండల కమిటీ గా డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలు అనేకం ఉన్నాయి. మెస్ బకాయిలు, స్కాలర్ షిప్స్, హస్టల్స్ రిపేర్లు, పెండింగ్ ఫెలోషిప్స్, రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగా అభివృద్ధి కోసం నిధులు, నూతన భవనాలు ,రెగ్యులర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పేరుతో వేలాది రూపాయలు ఫీజులు పెంపు ఈ అంశాలపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. వీటి గురించి మాట్లాడకుండా విద్యార్థులు గొంతు నోక్కె ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజాపాలన పేరుతో నియంతృత్వం అమలు చేయడాన్ని వెనక్కి తీసుకుని, తక్షణమే ఈ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ కళాశాల కమిటీ నాయకులు శివ,సన్నీ, అరవింద్,వేణు ,మహేష్, అనిల్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పీకే మల్లెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో త్రాగునీటి సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే బాలు నాయక్.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20
చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మంచినీటి సమస్య నెలకొని ఉందని గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా గ్రామానికి విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు పాఠశాల సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను వంటవారిని, ప్రధానోపాధ్యారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా భోజనం సరిగా , కూరలు మంచిగా పెడుతున్నారా లేదా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మంచినీటి సమస్యను పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, కృష్ణ వాటర్ అధికారులను ఆదేశించారు. పాఠశాల వంటగది లేక ఎండలోనే వంటలు చేయాల్సిన పరిస్థితి నెలకొనదని వంటవారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత పిఆర్ఏని పిలిపించి త్వరితగతిన వంటగదిని కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లక్ష్మి,మధ్యాహ్న భోజన చేసే వంట సిబ్బంది ఎంపీడీవో సుజాత, తాసిల్దార్ రామకాంత్ శర్మ, పంచాయతీరాజ్ ఏ ఈ వినయ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ మురళీకృష్ణ, మాల మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం పి ఎస్ ఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, పలు శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు..ఆల్ ది బెస్ట్

## పరీక్షలు హ్యాపీగా రాయండి

కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు పద్మారం వెంకటేష్ యాదవ్



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 20)
రాష్ట్ర వ్యాప్తంగా నేడు శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండ పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత పొందాలనిబ షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మారం వెంకటేష్ యాదవ్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని చెప్పారు చాలా మంది విద్యార్థులుఒత్తిడికి ఆందోళన కు గురికావద్దన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలకు ముందు రోజు త్వరగా పడుకొని త్వరగా లేవాలని సూచించారు. అనవసరమైన మెటీరియల్ చదవవద్దని సూచించారు. టీచర్స్ సూచించిన విధంగా విద్యార్థులు నడుచుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి వెళ్లే సమయంలో హాల్ టికెట్, పెన్నులు,పరీక్షా ప్యాడ్ మరియు ఎండలు ఎక్కువగా ఉన్నందువల్ల వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లాలని సూచించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21 మార్చి 2025

# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## ఎమ్మెల్యే బాలు నాయక్.- 4 కోట్ల 25 లక్షల వ్యాయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20 ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో 4 కోట్ల 25 లక్షల వ్యయ%శీ% తో అభివృద్ధి పనుల కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. తక్కెళ్లపల్లి గ్రామం నుండి మోదుగుల మల్లేపల్లి గ్రామం వరకు 4 కోట్ల వ్యాయ%శీ%తో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు,కిష్టరాయని పల్లి గ్రామం లో గ్రామంలో 10 లక్షల వ్యాయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు, పీకే మల్లెపల్లి గ్రామంలో 10 లక్షల వ్యాయామంతో సీసీ రోడ్డు నిర్మాణపనులు, ఎం మల్లేపల్లి గ్రామంలో 5 లక్షల వ్యాయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గ్రామ పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలను ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. కిష్టరాయనిపల్లి గ్రామంలో రైతులకు సంబంధించిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని దేవరకొండ ఆర్ డి ఓ తో మాట్లాడి సమస్యను పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా పీకే మల్లేపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాల లో నీటి సమస్య ఉండడంతో సంబంధిత అధికారులను పిలిపించి పాఠశాలకు వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మోదుగుల మల్లేపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య త్రాగునీటి సమస్య ఉందని గ్రామ ప్రజలు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు

. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఎంపీడీవో సుజాత, తాసిల్దార్ రామకాంత్ శర్మ, పంచాయతీ రాజ్ ఏ ఈ వినయ్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ, విద్యుత్ శాఖ ఎఈ మురళీకృష్ణ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోతం అలివేలు సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్ ,దొంతం వెంకట నరసింహ్మారెడ్డి, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి



అంగిరేకుల గోవర్ధన్, మా సభాస్కర్, ముచ్చర్ల యాదగిరి. మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్,ఎరుకల వెంకటయ్య గౌడ్, ఉప్పు శ్రీశైలం, గౌని జంగయ్య గౌడ్ గుండ్లపల్లి అనిత నర్సిరెడ్డి, కొప్పుల అశోక్ గౌడ్, గండు శ్రీనివాస్, గండు వెంకటయ్య, రవీందర్ గౌడ్, గాద్దుల యాదయ్య, వి. శత్రు నాయక్, పూల్ సింగ్ నాయక్, కొండల్ యాదవ్, గోవిందు రవి, పలు గ్రామపంచాయతీల కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షుడిగా చీమల రామ కృష్ణ నియామకం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20 జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ జర్నలిస్టు చీమల రామకృష్ణ యాదవ్ సన్మానించిన ఇబ్రహీంపట్నం సీనియర్ జర్నలిస్టుల బృందం. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని సీతారాంపేట జర్నలిస్టు కాలనీలో సీనియర్ జర్నలిస్టులో తోటి జర్నలిస్టు కు రాష్ట్ర అధ్యక్షుడు పదవి రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ, రామకృష్ణ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ యాదవుల హక్కుల గురించి, పోరాడుతామని, రాష్ట్ర వ్యాప్తంగా, పలు ప్రాంతాల్లో యాదవులు వెనుకబడి ఉన్నారని, విద్యా రిజర్వేషన్ పరంగా, ప్రభుత్వం చొరవ తీసుకొని, ప్రత్యేక యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,అలాగే మూడు దశాబ్దాల కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసిన రామకృష్ణ యాదవ్ కు ఉన్న అనుభవం మేరకు ప్రతి సమస్య పైన, గాన ఉందని, సమస్యలపై కూడా తనకున్న అనుబంధం జోడించి, రాష్ట్రవ్యాప్తంగా యాదవులను ఒక తాటిపై నడిపించడానికి ,నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, అలాగే ఈ అవకాశం కల్పించిన జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీం పట్నం సీనియర్ జర్నలిస్టులు మాట్లాంతూ జర్నలిస్టుకులకు అరుదైన అంత గౌరవం దక్కిందని, అభిప్రాయపడ్డారు, యాదవ సామాజిక వర్గంలో చెందిన రామకృష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణకు సన్మానం



చింతపల్లి, న్యూస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20 చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన కురుమేటి వెంకటరమణ నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సేవలు అందించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ మరియు మాదిగ ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా గురువారం చింతపల్లి మండలం లో వివిధ హోదాలో పనిచేస్తున్నటువంటి వ్యక్తులు వెంకటరమణకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## స్పీకర్ డిలైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం




చందూరు మార్చి 20 (సూర్య టుడే):
చందూరు మండలం తేరట్టిపల్లి గ్రామానికి చెందిన బొట్టు గిరి చందూర్ కేంద్రంలో దుర్గా కాంప్లెక్స్ లో స్పీకర్ డిలైట్ సెంటర్ ను ఈరోజు మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభిస్తూన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల అధినేత కోడి శ్రీనివాసులు ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం జరిగింది.

## కమనీయం కడురమణీయం శ్రీ ద లక్ష్మీనరసింహ్మాస్వామి కళ్యాణ మహోత్సవం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20
కన్నుల పండుగ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేలాదిమంది భక్తులు నడుమ శ్రీ వెంకటేశ్వర నగర్ మాల్ లో నిర్వహించారు. గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి కల్యాణ మహోత్సవం వేదమంత్రోచ్చరణలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి తరఫున కొంతమంది భక్తులు, అమ్మవారి తరపున కొంతమంది భక్తులు, పాల్గొని స్వామివారికితలంబ్రాలను నూతన పట్టు వస్త్రాలు,అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి తులాభారం గావించారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. సాక్షాత్ శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి విచ్చేసి కళ్యాణం జరిపించుకున్నట్లుగా భక్తులను ఈ కళ్యాణ మహోత్సవం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలపించిన భక్తి పాటలుఎంతగానో ఆకట్టుకున్నాయి.
తమిళనాడులోని వారాయిని అమ్మవారి దివ్య క్షేత్రంలో జరిగిన విధంగా వేద పండితులుస్వామివారి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులు స్వామి వారికి కట్న కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా పూల బంతులతో కళ్యాణం పై కూర్చున్న భక్తులు ఆటలాడారు. అనంతరం నారికేలాలను వేలం పాట పాడి స్వీకరించారు.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నప్రసాద కార్యక్రమాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోవేలాదిమంది భక్తులు, ఆలయ కమిటీ చైర్మన్ ఊరేలక్ష్మణ్, మాస భాస్కర్ ఆలయ కమిటీ సభ్యులు మద్దెల కృష్ణ గౌడ్ కోడిదూటి జంగయ్య, ఆంజనేయులు,చారి, గ్రామ పెద్దలు వేద పండితులుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం



చండూర్ మార్చి 20 (సూర్య టుడే):
మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల డిమాండ్ ను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. దశబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన ను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి దామోదర రాజనర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మాట్లాడుతూ మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకు తగినట్లుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, తోటి నారాయణ, సర్పంచులు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, మాధగోని రాజేష్ గౌడ్, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, పాల్వాయి జితేందర్, చెరుకు వెంకన్న, ఆరెళ్ళ సైదులు, వనం యాదయ్య, కుంభం చెన్నారెడ్డి, మేకల మల్లయ్య, అప్పారావు, యాదయ్య, పండ్ల బండి సైదులు, బుచ్చపోతుల నరసింహ, పోగుల ప్రకాష్, బుచ్చపోతుల శ్రీను, జనిగల ముత్యాలు, యాదగిరి, కృష్ణ, రామ్ రెడ్డి, రవి, చంద్రయ్య, కృష్ణ, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు నిలువుటద్ధం రాష్ట్ర బడ్జెట్

### సమతూకంగా అభివృద్ధి, సంక్షేమం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.



మంచాల,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 20
తెలంగాణ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధిని సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా పాలనకు నిలువుటద్ధంలా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక సవాళ్ళను ఎదురుకుంటూ ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేసేలా 3,04,965 కోట్లతో బడ్జెట్ రూపొందించారని అన్నారు రైతులకు మహిళలకు లబ్ది చేకూర్చే విధంగా యువతకు స్వయం ఉపాధి కల్పించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని అన్నారు ఆరు గ్యారంటీలు మరియు సంక్షేమ పథకాలకు లక్ష కోట్లకు పైన కేటాయించారని ఎస్సీ సంక్షేమం గ్రామీణభివృద్ధికి పెద్దపీట వేస్తూ వ్యవసాయం పంచాయతీ రాజ్ శాఖకు విద్యా నీటి పారుదల శాఖలకు భారీగా నిధులు కేటాయించారని అన్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని భావించి యువతపై ప్రత్యేక ద్రుష్టి సారించి ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకంకు అధిక నిధులు కేటాయించారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి మార్గ నిర్దేశనం చేసేలా ఈ బడ్జెట్ ఉందని అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం వల్ల ఈ బడ్జెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని అన్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21
మార్చి 2025

## సంపాదకీయం

# రాజకీయ సంస్కరణలు రావాలి !

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటు న్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మ్‌ల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. ముువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళు తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు.

మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ద విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి.

# పక్కా ఓటర్ కార్డుకు అడుగు పడాలి

## ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి- ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి పెట్టాలి




న్యూఢిల్లీ,మార్చి20 ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో ఓటును అనుసంధానం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి ఈ పని ఎప్పుడో చేయాలి. ఓటు అన్నది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంతో విలువైనది. దీనిపై నిర్లక్ష్యం తగదు. ఓటర్ల నమోదు నుంచి దొంగ ఓట్ల వరకు ..ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకులు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్ష ణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటు న్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దు తారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.

ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారిం చవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగిం చకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# పథకాల పేర్లు మార్పులు

## రాజకీయ రచ్చ చేస్తున్న నేతలు

విశాఖపట్టణం,మార్చి20: ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. మొన్న హెల్త్ యూనివర్సిటీ- ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా పేర్లను తొలగిం చడంపై వైరాపా ఆందోళనలకు దిగుతోంది. ఇందులో విశాఖ స్టేడియం ఇప్పుడు పేరు మార్చుకుంది. గతంలో హెల్త్ వర్సిటీకి ఎన్నో ఏళ్లుగా ఎన్టీఆర్ పేరు ఉండేది. జగన్ దానిని కెటికి వైఎస్ పేరు తగిలించారు. కడప జిల్లాను కేవలం వైఎస్సార్ జిల్లాగా చేశారు. ఇక్కడ ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసారు. జగన్ అధికారంలోకి రాగానే కూల్చవేతలతో మొదలు పెట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భవనాన్ని కూల్చారు. ఇలా ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పేర్లు మారుస్తున్నారు. దీనికి స్వస్తి పలకాల్సి ఉంది. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది., ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును యధాతథంగా మార్చేసింది. ప్రభుత్వం. అటు- పథకాలకు..ఇటు- కట్టడాలకు దివంగత సీఎం వైఎస్ పేరు తొలగించడంపై వైసీపీ మండిపడుతోంది... ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో ఆందోళనకు పిలుపునిచ్చింది.. దీంతో అక్కడ వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్యకర్తలు వైఎస్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ- పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది... ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగలబెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. విశాఖలోని స్టేడియంకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్నినిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు దిగారు. ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ- పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. ఇది కావాలని చేసి లేని రచ్చను చేసింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం.

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21 మార్చి 2025




## కొనసాగుతున్న లాభాల జోరు.. సెన్సెక్స్ 900 పాయింట్లు జంప్

ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. కొనసాగుతున్న లాభాల జోరు.. సెన్సెక్స్ 900 పాయింట్లు జంప్.. ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. వరుసగా నాలుగో రోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ముఖ్యంగా ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. బుధవారం ముగింపు (75, 449)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా




లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి.

## ఉలిక్కి పడేలా చేస్తున్న బంగారం, వెండి ధరలు.. రోజు రోజుకూ..

బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా తగ్గినప్పటికీ గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర ఉట్టెక్కింది.

బుధవారం జీవిత కాల గరిష్ఠానికి చేరిన బంగారం ధర గురువారం (20-03-2025) రోజు స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో నిన్న 10 గ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.90 వేలకు పెరిగి కొనుగోలు దారులకు భారీ షాక్ ఇచ్చింది. అయితే ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.88,660 ఉండగా.. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.81,272గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.88,820 కాగా.. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.81,418గా ఉంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.88,960 చేరుకోగా.. 22 క్యారెట్ల తులం పసిడి రేటు రూ.81,547గా ఉంది.




బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా తగ్గినప్పటికీ గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర ఉట్టెక్కింది. ఆయన తీసుకుంటున్న వరస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా గోల్డ్‌ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. తాజాగా ట్రంప్ తీసుకున్న మరో నిర్ణయం బంగారానికి డిమాండ్ భారీగా పెంచింది. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో పెట్టుబడుదారులంతా ఒక్కసారిగా పసిడి వైపు మ్నొగ్గు చూపడంతో రేటు అమాంతం పెరిగిపోయింది.

## జీసీసీ ఉద్యోగులకు జీతాల జోష్

వచ్చే ఏడాది కాలంలో దేశంలోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో (జీసీసీ) వేతనాలు 9.8 శాతం మేర పెరగవచ్చని డిజిటల్ నైపుణ్య పరిష్కారాల సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ తాజా నివేదిక అంచనా వేసింది....

జీసీసీ ఉద్యోగులకు జీతాల జోష్

వచ్చే ఏడాది కాలంలో 9.8% వేతన వృద్ధి

ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు గరిష్ఠం

హైదరాబాద్, ముంబై కేంద్రాలు టాప్ పేయర్స్

ఎన్ఎల్‌బీ సర్వీసెస్ నివేదికలో వెల్లడి

ముంబై: వచ్చే ఏడాది కాలంలో దేశంలోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో (జీసీసీ) వేతనాలు 9.8 శాతం మేర పెరగవచ్చని డిజిటల్ నైపుణ్య పరిష్కారాల సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ తాజా నివేదిక అంచనా వేసింది. ఉద్యోగుల వేతనాలు, వృద్ధిలో జీసీసీలు సంప్రదాయ ఐటీ కంపెనీలను మించిపోయాయని పేర్కొంది. 2030 వరకు జీసీసీల రంగం వేతనాల్లో 9-12 శాతం సంచిత వృద్ధిని నమోదు చేయనుందని అంచనా వేసింది. "ప్రపంచవ్యాప్త జీసీసీల్లో 55 శాతానికి పైగా భారత్‌లోనే ఉన్నాయి.




2030 నాటికి జీసీసీల మార్కెట్ సైజు 11,000 కోట్ల డాలర్లకు చేరవచ్చని అంచనా. క్రియాశీలత, వ్యయ దక్షత, భారీ సంఖ్యలో నిపుణులను కోరుకునే సంస్థలకిప్పుడు జీసీసీలు కీలక కేంద్రాలుగా మారాయి. జీసీసీలు వేగంగా వృద్ధి చెందుతుండటంతో వాటిల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన వారు ఇదివరకంటే అధిక వేతన పెంపు డిమాండ్ చేయగలుగుతున్నారు" అని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ సీఈఓ సచిన్ అలుగ్ అన్నారు. దేశంలోని 6 నగరాల్లోని 10 రంగాలకు చెందిన 207 జీసీసీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది.

## సీఎస్‌కేను మరో రెండేళ్లు నిషేధించండి!

### చెన్నై జట్టు అభిమానుల డిమాండ్




చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఫ్రాంచైజీని మరో రెండేళ్ల పాటు నిషేధించాలని ఆ జట్టు అభిమానులే డిమాండ్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ.. టికెట్ల విషయంలో అభిమానులను దారుణంగా మోసం చేసిందని ఆరోపిస్తున్నారు. టికెట్లను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా.. సగం టికెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో పెట్టారని మండిపడు తున్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మార్చి 23(ఆదివారం)న చెపాక్ మైదానం వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు బుధవారమే ప్రారంభమయ్యాయి. చెన్నై చెపాక్ స్టేడియానికి 40 వేల సీటింగ్ కెపాసిటీ ఉండగా.. ఇందులో 35వేలకు పైగా టికెట్లను ఆన్‌లైన్ ద్వారా విక్రయించాలి.అయితే ఆన్‌లైన్‌లో రిలీజ్ చేసిన క్షణాల్లోనే టికెట్లన్నీ అయిపోయాయి. టికెట్ల కోసం గంటలకొద్దీ ఆన్‌లైన్ వేదికగా వేచి ఉన్నా.. దొరకలేదని, అసలు టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అమ్మడం లేదని సీఎస్‌కే ఫ్యాన్స్ ఆరోపిస్తు న్నారు. స్టేడియంలోని సగం టికెట్లను తెలిసిన వారికే ఇస్తున్నారని, మరికొన్ని బ్లాక్‌లో అమ్ముతున్నారని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 40 వేల టికెట్లు మాత్రమే ఉండగా.. ఈ మ్యాచ్ కోసం రెండు లక్షల యాభై వేల మంది వేచి చూసినట్లు గణంకాలు చెబుతున్నాయి. చెన్నైలో ధోనీకి ఫుల్ క్రేజ్ ఉండటంతో పాటు ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ బరిలోకి దిగుతుండటం కూడా టికెట్లను డిమాండ్‌ను అమాంతం పెంచినట్లు తెలుస్తోంది.చెపాక్ స్టేడియంలో కనీస టికెట్ ధరనే రూ. 1400గా ఉండగా.. బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను 10 రెట్లు పెంచి అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను మరో రెండేళ్ల పాటు నిషేధం విధించాలని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. గతంలో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే.

## మైదానంలో నాకు అండగా నిలవండి

### ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభా నికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చి నప్పుడు నన్ను ప్రోత్సహిం చండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్న ప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియ ంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్





తప్పా మరే రంగును చూడకూడదనుకుం టున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమా నాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచి స్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.

## హెచ్ సీఏలో భారీ అవినీతి..

### రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్ సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019%-%2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు.అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ. 21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి. అలాగే బాడీ డ్రెంచ్



ఇండియా అకౌంట్ నుంచి రూ. 52 లక్షలు బదిలీ అయ్యాయని దర్యాప్తులో తేలింది. ఇలా క్విడ్ ప్రో కో విధానంలో సురేందర్ కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 90.86 లక్షలు చేరినట్టు ఆధారాలు సేకరించింది. దీని అధారంగా కేసు నమోదు చేసిన ఈడీ, దర్యాప్తు చేస్తోంది. అయితే తాజాగా ఈ కుంభకోణంపై క్రికెట్ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేశవాళీలో హైదరబాద్ జట్టు ఆటతీరు అంతంతమాత్రమేనని, ఇక ఇలాంటి కుంభకోణాలతో అటు హైదరాబాద్, ఇటు తెలంగాణ పరువు మంట కలిసిందని వాపోతున్నరు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 21 మార్చి 2025

# తమన్‌ను అన్ ఫాలో అవుతున్న చరణ్



## అదంతా ఉత్తిదే అని తేల్చిన రామ్‌చరణ్

స్టార్ హీరో రామ్ చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో అయ్యారనే వార్త రెండు రోజుల నుంచి వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చరణ్ టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని వెల్లడించింది. రామ్‌చరణ్ మొదటినుంచి సోషల్ మీడియాలో తక్కువ మందిని మాత్రమే ఫాలో అవుతున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఆయన ఫాలో అయ్యే వారిలో ఉంటారు. చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను అన్‌ఫాలో అయ్యారనే వార్తల్లో నిజం లేదని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పడింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' పాటల వ్యూస్ గురించి మాట్లాడారు. యూట్యూబ్‌లో ఈ పాటలకు ఎక్కువ వ్యూస్ రాలేదన్నారు. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్క దాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారని అన్నారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి.

# రజనీ స్ఫూర్తితో లూసిఫర్‌లో సన్నివేశం

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు.

రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' –ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం

# బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

## సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు



బ్రిటన్ పార్లమెంటు–లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు.

ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ



సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్‌డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి.


పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది.

ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది.

త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.

# మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా

## తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలేఅంటున్న దీపిక



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొన డం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తు న్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యత లను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్'లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

# జాక్ చిత్రం నుంచి కిస్ సాంగ్ విడుదల

## బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్దూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్'



సినిమాలో నటించాను.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com